# శాతవాహనుల పాలన - రాజకీయ పరిణామాలు

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

- మత్స్య పురాణం 29 మంది శాతవాహన రాజులు క్రీ.పూ. 225 నుంచి క్రీ.శ.225 వరకు 450 సంవత్సరాలపాటు పరిపాలించారని చెపుతుంది.
- శాతవాహనుల పాలన కాలాన్ని తొలి శాతవాహనులు, మలి శాతవాహనులుగా విభజించారు. శాతవాహన రాజ్య స్థాపన నుంచి గౌతమీపుత్ర శాతకర్ణి రాజ్యానికి వచ్చే వరకు తొలి శాతవాహనులని, గౌతమీపుత్ర శాతకర్ణి నుంచి చివరి వరకు మలి శాతవాహనులని అంటున్నారు.

| శాతవాహనుల్లో ముఖ్య రాజులు | |
|---|---|
| శ్రీముఖుడు | కృష్ణుడు |
| మొదటి శాతకర్ణి | రెండో శాతకర్ణి |
| కుంతల శాతకర్ణి | హాలుడు |
| గౌతమీపుత్ర శాతకర్ణి | వశిష్ఠీపుత్ర శాతకర్ణి |
| వశిష్ఠీపుత్ర పులోమావి | యజ్ఞశ్రీ శాతకర్ణి |
| మూడో పులోమావి | |

### శ్రీముఖుడు

- కణ్వవంశ రాజు సుశర్మను వధించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.
- శాతవాహన రాజుల్లో ప్రముఖుడు, వంశకర్త/వంశ మూలపురుషుడు శ్రీముఖుడే.
- శాతవాహన రాజ్య స్థాపనకు పునాదులు వేసిన స్వతంత్ర పాలకుడు. ఇతని నాణేలపై ఏనుగు, ఉజ్జయిని గుర్తులు కలవు. నాణేలలో ఇతని పేరు చిముఖగా పేర్కొన్నారు.
- మహారాష్ట్ర పాలకులైన మహారథికులతో వైవాహిక సంబంధాలను ఏర్పరచుకున్నాడు.
- మహారథి త్రనకైరో కుమార్తె నాగానికను తన కుమారుడైన మొదటి శాతకర్ణికి ఇచ్చి వివాహం చేశాడు.
- జైన సారస్వతం ప్రకారం శ్రీముఖుడు మొదట జైన మతస్థుడు తర్వాత వైదిక మతాన్ని స్వీకరించాడు.
- శ్రీముఖుడు 23 సంవత్సరాలపాటు రాజ్య పాలన చేశాడు.
- ఇతనికి ఉన్న ఇతరపేర్లు: చిముఖ, శిశుక, సింధుక, సిప్రక, సుద్ర, బలపుచ్ఛక, బలి

### కృష్ణుడు

- ఇతను శ్రీముఖుడి తమ్ముడు. ఇతనికి ఉన్న మరోపేరు కన్హుడు.
- ఇతని కాలంలో దక్షిణ భారతదేశంలో భాగవత మతం ప్రవేశ పెట్టబడింది.
- కన్హుడు బౌద్ధ సన్యాసుల కోసం ధర్మ మహా మాత్య అనే ఉద్యోగులను నియమించాడు.

### మొదటి శాతకర్ణి

- మొదటిసారిగా తన పేరును శాతవాహన అనే వంశ నామాన్ని జోడించిన తొలి శాతవాహన రాజు. శ్రీముఖుడి కుమారుడు.
- దేవి నాగానిక వేయించిన నానాఘాట్ శాసనంలో పేర్కొన్న శాతకర్ణి ఇతనే అని ఎక్కువ మంది చరిత్రకారులు భావిస్తున్నారు.
- ఖారవేలుడు మొదటి శాతకర్ణి రాజ్యంలోని ముషిక నగరంపై దాడిచేసి ఆ నగరానికి పితుండ అని పేరు పెట్టాడని హాతిగుంఫా శాసనం తెలియజేస్తుంది.
- వైదిక మతం ప్రకారం యజ్ఞయాగాదులను నిర్వహించిన మొదటి శాతవాహనరాజు.

| మొదటి శాతకర్ణి బిరుదులు | |
|---|---|
| ఏకవీర | శూరుడు |
| దక్షిణాపథపతి | అప్రతిహత చక్ర |
| **మొదటి శాతకర్ణికి సమకాలీన రాజులు** | |
| ఉత్తర భారతదేశం– | పుష్యమిత్రశుంగుడు |
| కళింగ – | ఖారవేలుడు |
| ఇండోగ్రీకురాజు – | డెమిట్రియస్ |
| ఇండో గ్రీకురాజు – | మీనాండర్ |

- మొదటి శాతకర్ణి శుంగరాజైన పుష్యమిత్ర శుంగుడుని ఓడించాడు.
- శాతకర్ణి రెండు అశ్వమేథయాగాలు, ఒక రాజసూయ యాగంతోపాటు 20 క్రతువులు నిర్వహించాడు.
- ఈ సందర్భంగా వేలకొద్ది కర్షపణాలు, ఆవులు, ఏనుగులు, గుర్రాలను దానం చేశాడు.
- ఇతను పుష్యమిత్రశుంగుడుపై సాధించిన విజయాలకు చిహ్నంగా ఉజ్జయిని పట్టణ గుర్తు గల నాణేలను ముద్రించాడు.
- ఏనుగు గుర్తుతో నాణేలను కూడా ముద్రించాడు.
- తొలిసారిగా బ్రాహ్మణులకు వెండి నాణేలతో పాటు భూములను కూడా దానం చేసి వాటికి పన్ను మినహాయింపు ఇచ్చాడు.
- ఇతని తర్వాత పుర్ణోత్సంగడు రాజ్యానికి వచ్చాడు.

### రెండో శాతకర్ణి

- ఇతను 56 సంవత్సరాలపాటు రాజ్యపాలన చేశాడు.
- ఇతని కాలంలోనే శక– శాతవాహన సంఘర్షణలు ప్రారంభమయ్యాయి.
- సాంచి స్థూపంపై గల శాసనం ఇతడిదే అని కొందరి పండితులు భావిస్తారు.
- ఇతడు శకుల నుంచి మాళవను ఆక్రమించాడు.
- రెండో శాతకర్ణి తర్వాత వరసగా లంబోదరుడు, అపీలకుడు, మేఘస్వాతి, స్వాతి, స్కందస్వాతి, మృగేంద్రస్వాతికర్ణి, కుంతల శాతకర్ణి, స్వాతికర్ణి అనే ఎనిమిది మంది రాజులు పాలించారు
- వీరిలో అపీలకుడిదిగా భావిస్తున్న పెద్ద రాగి నాణేం చందా జిల్లాలో దొరికింది. ఇతడు 12 ఏండ్లు పాటు రాజ్యపాలన చేశాడు.

### కుంతల శాతకర్ణి

- ఇతని కాలంలోనే ప్రాకృతభాష స్థానంలో సంస్కృతం రాజ భాషగా మారింది.

**ఇతని ఆస్థానంలో పండితులు**

- వాత్సాయనుడు – కామసూత్రాలు
- గుణాఢ్యుడు –బృహత్కథ
- శర్వవర్మ –కాతంత్ర వ్యాకరణం
- వాత్సాయనుడి కామసూత్ర గ్రంథంలో కుంతల శాతకర్ణి ప్రస్తవన ఉంది.
- ఇతడి నాణేలపై పాటలీపుత్ర చిహ్నాన్ని ముంద్రించాడు..



### హాలుడు

- శాతవాహన రాజుల్లో 17వ రాజు.
- ఇతడు సారస్వతాభిమాని. సాహితీవేత్త, స్వయంగా కవి వత్సలుడనే బిరుదు ఉంది.
- కేవలం ఒక సంవత్సరం మాత్రమే పరిపాలించాడు.
- బాణుడు హర్ష చరిత్రలో గాథాసప్తశతిని హర్షుడు రచించాడని పేర్కొన్నాడు.
- పాకృతభాషలో సామాజిక పరిస్థితులపై 700 శృంగార గాథలను గాథాసప్తశతిలో రచించాడు.
- సింహాళ రాకుమార్తె లీలావతిని వివాహం చేసుకున్నాడు. సప్తమ గోదావరి వద్ద భీమేశ్వర సన్నిధిలో ఈ వివాహం జరిగినట్లు కుతూహలుడు లీలావతి కావ్యంలో పేర్కొన్నాడు.
- వాత్సాయన కామసూత్రం, రాజశేఖరుడి కావ్య మీమాంస గ్రంథాలు హాలుడి గురించి ప్రస్తావించాయి.
- ఇతని కాలాన్ని పాకృతంలో స్వర్ణయుగంగా కీర్తించారు.

### గౌతమీపుత్ర శాతకర్ణి

- శాతవాహన రాజుల్లో 23వ రాజు
- శాతవాహన చక్రవర్తుల్లో అగ్రగణ్యుడు. గొప్ప విజేత.
- ఏడీ 78లో శాలివాహన యుగాన్ని ప్రారంభించాడు.
- మాతృసంజ్ఞను వాడిన మొదటి శాతవాహనరాజు.
- శాతవాహన రాజుల్లో పేరుకు ముందు తల్లి పేరును పెట్టుకునే సంప్రదాయం గౌతమీపుత్ర శాతకర్ణితోనే ప్రారంభమైంది.
- ఇతని తల్లి గౌతమీ బాలశ్రీ నాసిక్ శాసనాన్ని అతని మరణానంతరం వేయించింది. ఈ శాసనంలో తన కుమారుడి దండయాత్రలను, విజయాలను వివరించింది.
- శాతవాహన రాజ్య పశ్చిమ సరిహద్దులను క్షహరాట వంశీయులు పాలించేవారు. క్షహరాట వంశీయుల్లో శకరాజు నహపాణుడు గొప్పరాజు.
- శక–శాతవాహనుల మధ్య సముద్ర వ్యాపారం కోసం నిరంతరం ఘర్షణలు జరుగుతుండేవి.
- క్షహరాట వంశీయుడైన శకరాజు నహపాణుడికి గౌతమీపుత్ర శాతకర్ణికి మధ్య మహారాష్ట్రలోని జోగల్‌తంబి వద్ద యుద్ధం జరిగింది. దీన్నే జోగల్‌తంబీ యుద్ధం/ గోవర్ధనహార యుద్ధం అంటారు.
- యుద్ధంలో క్షహరాట వంశాన్ని పూర్తిగా అంతం చేసి నహపాణుడిని హతమార్చి క్షహరాట వంశ నిరవశేషకర అనే బిరుదును పొందాడు.
- గౌతమీ పుత్రశాతకర్ణి శకులను, యవనులను, పల్లవులను ఓడించాడు. క్షాత్రప వంశాన్ని నిర్మూలించాడు. శాతకర్ణి అనుప, అపరాంత, సౌరాష్ట్ర, కుకుర, అవంతి రాజ్యాలను జయించాడు.
- జోగల్ తంబి వద్ద శాతకర్ణి పునర్ ముద్రించిన నాణేలు ఒక రాశిగా (9,270 నాణేలు) దొరికాయి.
- గౌతమీ పుత్ర శాతకర్ణి నాసిక్‌గుహల్లో రెండు శాసనాలను వేయించాడు. ఒకటి 18వ పాలనా సంవత్సరానికి చెందినది. రెండోది 24వ పాలనా సంవత్సరాలని చెందినది. ఇతడి నాణేలు కొండాపూర్, పెదబంకూర్ వద్ద వందల కొద్ది దొరికాయి.
- ఇతని కాలం నాటి టంకశాల నాగార్జున కొండ వద్ద లభించింది.

| గౌతమీపుత్ర శాతకర్ణి బిరుదులు | |
|---|---|
| ఏకబ్రాహ్మణ | ఏక ధనుర్ధరుడు |
| ఏకశూరుడు | ఆగమనిలయుడు |
| త్రిసముద్రలోయ పీతావాహన | |
| బేనకటక స్వామి | శకసంహారి |
| వర్ణసాంకర్య నిరోధక | |

- మొదటి దక్షిణ దేశ రాజుగా ఖ్యాతి గడించాడు.
- పరమత సహనం పాటించి బౌద్ధ మతాన్ని కూడా ఆదరించి, బౌద్ధ బిక్షువులకు భూదానాలు చేయడంతోపాటు భద్రనేయ బౌద్ధశాఖ బిక్షువులకు నాసిక్‌లో గుహాలయాలను తొలిపించి ఇచ్చాడు.

### వాశిష్టీపుత్ర పులోమావి

- ఇతడు గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడు. ఇతడికి రెండో పులోమావి అనే పేరు ఉంది. ఇతని కాలంలోనే బాలశ్రీ నాసిక్ శాసనాన్ని జారీ చేసింది.
- నాసిక్ శాసనంలో దక్షిణ పథేశ్వరుడుగా కీర్తించబడ్డాడు.
- రాజధానిని అమరావతికి మార్చాడు.
- ఇతని కాలంలోనే అమరావతి స్థూప నిర్మాణం జరిగింది.
- ఇతడి బిరుదు నవనగర స్వామి.
- ఇతడి శాసనాలు నాసిక్, కార్లే, అమరావతి, మ్యాకదోని, బనవాసి మొదలైన చోట్ల ఉన్నాయి.

### వాశిష్టి పుత్ర శాతకర్ణి

- క్షాత్రప రుద్రదాముడు దక్షిణాపథప్రభువు శాతకర్ణిని రెండు పర్యాయాలు ఓడించినట్లు జునాగఢ్ శాసనంలో పేర్కొన్నాడు. ఈ ప్రస్తావన వాశిష్టీ పుత్ర శాతకర్ణికి సంబంధించినదై ఉంటుంది.
- ఇతడి పేరుతో ఉన్న వెండినాణేలు, సీసం నాణేలు గోదావరి, కృష్ణ ప్రాంతాల్లో దొరికాయి.
- ఇతడి రాణి చెక్కించిన కన్హేరి శాసనంలో అతని ప్రస్తావన ఉంది. ఆమె మహాక్షాత్రప (రుద్రదామన్) కుమార్తెగా చెప్పుకుంది.

### యజ్ఞశ్రీ శాతకర్ణి

- శాతవాహన రాజుల్లో యజ్ఞశ్రీ శాతకర్ణి చివరి గొప్పవాడు. ఇతడు పురాణాల్లో 26వ రాజు.
- ఇతడి శాసనాలు కన్హేరిలో రెండు, నాసిక్‌లో, చినగంజాం (కృష్ణ జిల్లా) వద్ద కూడా లభించాయి.
- శాతవాహన రాజులందరికంటే ఎక్కువ సంఖ్యలో నాణేలను ముద్రించాడు. ఇతడు తెరచాప, ఓడ గుర్తు గల నాణేలను ముద్రించాడు.
- విదేశీ వాణిజ్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. ఇతని కాలంలో రోమ్ దేశంతో వర్తకం విరివిగా జరిగేది.
- యజ్ఞశ్రీ శాతకర్ణి ఆచార్య నాగార్జునుడి సమకాలీనుడు.
- ఇతడు బౌద్ధమతాభిమాని. తన పరిపాలనా కాల చివరి దశలో నాగార్జునుడి ప్రభావం వల్ల మహాయాన బౌద్ధంను స్వీకరించినట్లు తెలుస్తుంది.
- ఇతను ఆచార్య నాగార్జునుడి కోసం నాగార్జున కొండ వద్ద 1500 గదులతో కూడిన పారావత విహారాన్ని నిర్మించాడు.
- అమరావతి స్థూపాన్ని విస్తరించాడు. ఇతని కాలంలోనే మత్స్య పురాణ సంకలనం ప్రారంభమైంది.
- ఇతని కాలంలోనే బౌద్ధమత గ్రంథాలు అధికంగా అనువాదం జరిగాయి.
- హర్షవర్ధుని ఆస్థాన కవి బాణభట్టు యజ్ఞశ్రీ శాతకర్ణిని త్రిసముద్రాధిపతిగా పేర్కొన్నాడు.
- కథాసరిత్సాగరం ప్రకారం నాగార్జునుడు శాతవాహన యువరాజు చేతిలో హత్య చేయబడ్డాడని అనంతరం రాజ్యం అల్లకల్లోలమైందని సూచిస్తుంది.
- యజ్ఞశ్రీ శాతకర్ణి రుద్రదాముని చేతిలో ఓడిపోయి పశ్చిమ ప్రాంతాన్ని కోల్పోయాడు.
- యజ్ఞశ్రీ శాతకర్ణి తర్వాత ముగ్గురు శాతవాహన రాజులు 17 సంవత్సరాలు పాలించారు. వారు విజయ శాతకర్ణి, చందశ్రీ, మూడో పులోమావి.

### మూడో పులోమావి

- శాతవాహన రాజుల్లో చివరి వాడు
- ఇతనితో శాతవాహన సామ్రాజ్యం అంతమైంది.
- ఇతని రాజధాని బళ్లారి. ఇతను జారీ చేసిన మ్యాకదోని శాసనం శాతవాహనుల పతనం గురించిన వివరాలు అందిస్తుంది.
- ఇతని మరణానంతరం శాతవాహనుల రాజ్యం అంతం అయి వీరి సామంతులైన అభీరులు, చుటు వంశీయులు, ఇక్ష్వాకులు, పల్లవులు విజృభించి స్వతంత్రులై, సొంత రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారు.

---

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

## ఇండియన్ బ్యాంక్‌లో...

**ఇండియన్ బ్యాంక్‌లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 146
- **పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, క్రెడిట్, ఫారెక్స్ ఆఫీసర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 1
- **వెబ్‌సైట్:** www.indianbank.in

## హెచ్‌ఎల్‌ఎల్ లిమిటెడ్‌లో...

**హెచ్‌ఎల్‌ఎల్ లిమిటెడ్‌లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 39
- **పోస్టులు:** మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- ఈ పోస్టులకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 27
- **వెబ్‌సైట్:** www.lifecarehll.com

## ఎన్‌ఎఫ్‌డీసీలో...

**ముంబైలోని నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌ఎఫ్‌డీసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 21
- **పోస్టులు:** జనరల్ మేనేజర్, మేనేజర్, డీజీఎం, అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఆఫీసర్, అసిస్టెంట్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://nfdcindia.com

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. కరెంట్ అఫైర్స్, కెమిస్ట్రీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

## డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు సంబంధించి కింది వాటిలో సరైనవి?
   1) ఈసారి డాక్టర్ నాగరాజు సురేంద్రకు వచ్చింది
   2) గాలిబ్ నాటి కాలం పేరుతో రాసిన అనువాదానికి వచ్చింది
   3) ఇప్పటి వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆరుగురికి వచ్చింది
   4) దేశంలోని మొత్తం 24 భాషల సాహిత్యవేత్తలకు ఈ పురస్కారం ఇస్తారు
   5) కేవలం దక్షిణ భారత సాహిత్యవేత్తలకు మాత్రమే ఇస్తారు
   **జవాబు: 1,2,3,4లు సరైనవి**
2. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   1) 1954 2) 1955
   3) 1966 4) 1974
   **జవాబు: 1**
3. మారిషస్ 56వ జాతీయ దినోత్సవాలకు మార్చి 12న ముఖ్య అతిథిగా హాజరైనవారు?
   1) ప్రధాని నరేంద్ర మోదీ
   2) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
   3) ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్
   4) విదేశాంగ మంత్రి జైశంకర్
   **జవాబు: 2**
4. ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న హైదరాబాద్ లిబరేషన్ డేని నిర్వహించాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఏ రోజున గెజిట్ జారీ చేసింది?
   1) 2024, మార్చి 12
   2) 2024, మార్చి 10
   3) 2024, మార్చి 11
   4) 2023, మార్చి 12
   **జవాబు: 1**
5. తెలంగాణ వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై ఉన్న టీఎస్‌ను టీజీగా మార్చడానికి కేంద్ర రవాణా శాఖ ఏ తేదీన గెజిట్ జారీ చేసింది?
   1) 2024, మార్చి 12
   2) 2024, మార్చి 1
   3) 2024, మార్చి 13
   4) 2023, మార్చి 12
   **జవాబు: 1**

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...

# ప్రపంచంలో స్టీలు ఉత్పత్తిలో భారతదేశ స్థానం ఎంత?



గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **2024, జనవరి 8న బిల్కిస్ బానో అత్యాచార కేసుపై సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించి సరైన వాక్యం?**
   ఎ. జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జయ్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది
   బి. తీర్పును మొత్తం 251 పేజీలతో వెలువరించింది
   సి. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం బిల్కిస్‌బానోపై అత్యాచారం జరిగింది, దీని దోషులు 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడగా, ఆ శిక్షను తగ్గిస్తూ గుజరాత్ ఉత్తర్వులు జారీ చేసింది
   డి. ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఈ తీర్పులో సమర్థించలేదు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి
2. **2023, డిసెంబర్ 3న బద్దలయిన మరాపి అగ్నిపర్వతం ఏ దేశంలో ఉంది?**
   1) ఐస్‌లాండ్ 2) గ్రీన్‌లాండ్
   3) ఇండోనేషియా 4) మలేషియా
3. **కింది వాటిలో సరైనది?**
   ఎ. పాకిస్థాన్ సాధారణ ఎన్నికల్లో డా.సవీరా ప్రకాశ్ పోటీ చేశారు
   బి. ఈమె ఖైబర్ పఖ్తుంక్వా నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన తొలి హిందూ మహిళ
   సి. ఈమెను పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నామినేట్ చేసింది
   డి. పాకిస్థాన్ ఎన్నికలు 2024, ఫిబ్రవరి 8న జరగనున్నాయి
   1) ఎ, సి, డి 2) బి, సి, డి
   3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
4. **2023, డిసెంబర్ 27న ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం/నిర్ణయాలు ఏవి?**
   ఎ. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటు
   బి. ప్రసార మాధ్యమ రంగంలో సహకరించుకొనేందుకు భారతదేశం, మలేషియా దేశాల మధ్య కుదిరిన ఒప్పందానికి ఆమోదం
   సి. 2024 సీజన్‌కు ఎండుకొబ్బరి మద్దతు ధర రూ.250లు, కురిడీ కొబ్బరి మద్దతు ధర రూ.300లు క్వింటాలు పెంచడానికి ఆమోదం తెలిపారు
   డి. 2024 సీజన్‌కు ఎండుకొబ్బరి క్వింటాల్ ధర రూ.11,160 కనీస ధర, కురిడీ కొబ్బరి క్వింటాల్ ధర రూ.12,000గా నిర్ణయించారు
   1) ఎ, బి, డి 2) ఎ, బి, సి, డి
   3) ఎ, బి 4) బి, సి, డి
5. **కింది వాటిలో సరైన వాక్యమేది?**
   ఎ. కేంద్ర ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో ఆరు సమర్థ శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించింది
   బి. ఈ ఆరు సమర్థ శిక్షణా కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించినవి
   సి. ఈ ఆరు సమర్థ శిక్షణా కార్యక్రమాలు iGOT కర్మయోగి ప్లాట్‌ఫాంపై ప్రారంభించారు
   1) ఎ, బి, సరైనవి, సి కాదు
   2) ఎ, సి సరైనవి, బి కాదు
   3) ఎ, బి, సి సరైనవి
   4) ఎ సరైనది, బి, సి కాదు
6. **భారతదేశం 'వైకల్యం విభాగం'లో సహకరించుకొనేందుకు ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?**
   1) సౌదీ అరేబియా 2) నమీబియా
   3) దక్షిణాఫ్రికా 4) ఫ్రాన్స్
7. **భారత రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలు చూసుకోవడానికి భారత ఒలింపిక్ సంఘం నియమించిన అడ్‌హక్ కమిటీని గుర్తించండి.**
   1) భూపిందర్ సింగ్ బజ్వా చైర్మన్, ఎంఎం సోమ్యా, బ్రిజ్ భూషణ్ సభ్యులు
   2) భూపిందర్ సింగ్ బజ్వా చైర్మన్, మంజూష కన్వర్, ఎంఎం సోమ్యా సభ్యులు
   3) భూపిందర్ సింగ్ బజ్వా చైర్మన్, ఎంఎం సోమ్యా, నిఖిల్ జరీన్ సభ్యులు
   4) భూపిందర్ సింగ్ బజ్వా చైర్మన్, మంజూష కన్వర్, సాక్షి మాలిక్ సభ్యులు
8. **నాంధఫా ఎగిరే ఉడత 42 సంవత్సరాల తర్వాత భారతదేశంలో 2023, డిసెంబర్ 28న ఏ రాష్ట్రంలో కనబడింది.**
   1) హిమాచల్‌ప్రదేశ్
   2) సిక్కిం 3) ఉత్తరాఖండ్
   4) అరుణాచల్ ప్రదేశ్
9. **2023 డిసెంబర్‌లో జరిగిన నియామకాలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. రాహుల్ రాస్‌గోత్రా | 1. కేంద్ర సాయుధ దళాల రిజర్వ్‌డ్ డైరెక్టర్ జనరల్ |
| బి. నీనా సింగ్ | 2. సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్ |
| సి. అనీష్ దయాల్ సింగ్ | 3. ఇండో–డిబెటన్ బోర్డర్ పోలీసు డెరెక్టర్ జనరల్ |
| డి. వివేక్ శ్రీవాత్సవ | 4. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం చీఫ్ |
| | 5. ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ & హోంగార్డ్స్ డైరెక్టర్ జనరల్ |

   1) ఎ–2, బి–3, సి–1, డి–5 2) ఎ–3, బి–2, సి–5, డి–4
   3) ఎ–3, బి–4, సి–1, డి–5 4) ఎ–2, బి–3, సి–5, డి–1

10. **ప్రపంచంలో స్టీలు ఉత్పత్తిలో భారతదేశ స్థానం ఎంత?**
    1) 2వ 2) 3వ
    3) 4వ 4) 5వ
11. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ & టెక్నాలజీ ఇటీవల చేసిన పరిశోధనల్లో కొవిడ్–19తో పాటు ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లను కింది వాటిలో ఏమి తినడం వల్ల రాకుండా ఉంటాయని ప్రకటించింది?**
    1) కొత్తిమీర 2) పుట్టగొడుగు
    3) పచ్చిమిర్చి 4) పన్నీరు
12. **2024, జనవరి 1న నుంచి NPCI అధికారికంగా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్‌ను ఏ మార్కెట్లలో ప్రవేశపెట్టింది?**
    1) ప్రాథమిక మార్కెట్
    2) ద్వితీయ మార్కెట్
    3) బులియన్ మార్కెట్
    4) స్పాట్ మార్కెట్
13. **కింది వాక్యాలను గమనించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**
    ఎ. ఎంఎస్ స్వామినాథన్ అవార్డును ప్రొ.బీఆర్ కాంబోజ్‌కు ప్రదానం చేశారు
    బి. ప్రొ.బీఆర్ కాంబోజ్ చౌదరి చరణ్ సింగ్ హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్
    సి. 'వన్ హెల్త్ వన్ వరల్డ్' అంతర్జాతీయ కాన్ఫరెన్స్ మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లోని రాజ్‌మాత విజయరాజె సింధియా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో జరిగింది
    డి. ప్రొ.బీఆర్ కాంబోజ్‌కు ఈ అవార్డును కర్ణాటక గవర్నర్ ధావర్‌చంద్ గెహ్లాట్ అందించారు
    1) ఎ, సి, డి 2) బి, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
14. **కింది వాటిలో సరికాని వాక్యమేది?**
    ఎ. 2024, జనవరి మొదటివారంలో 7వ భారత్–నేపాల్ సంయుక్త కమిషన్ సమావేశం జరిగింది
    బి. ఈ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది
    సి. ఈ సమావేశానికి భారత్ తరపున నరేంద్రమోదీ పాల్గొన్నారు
    డి. ఈ సమావేశంలో రెండు ఒప్పందాలపై సంతకాలు చేశారు
    1) ఎ, బి 2) సి, డి
    3) బి, సి 4) ఎ, డి
15. **2023లో భారతదేశంలో జరిగిన 18వ జీ20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా సాధించిన విజయాలు?**
    ఎ. లాస్, డ్యామేజ్ ఫండ్ ఏర్పాటు
    బి. గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్ ఏర్పాటు
    సి. ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్ ఏర్పాటు
    డి. పార్టనర్ షిప్ ఫర్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రకటన
    1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) బి, సి, డి
16. **2023, మార్చి 28–29 తేదీల్లో విశాఖపట్నంలో ఏ జీ20 వర్కింగ్ గ్రూపు సమావేశం జరిగింది?**
    1) 2వ మౌలిక సదుపాయాల వర్కింగ్ గ్రూపు సమావేశం
    2) 1వ మౌలిక సదుపాయాల వర్కింగ్ గ్రూపు సమావేశం
    3) 2వ వ్యవసాయ డిప్యూటీల సమావేశం
    4) 1వ పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశం
17. **SADA TANSEEQ విన్యాసాల గురించి సరైన వాక్యమేది?**
    ఎ. ఇవి జరగడం ఇదే మొదటిసారి
    బి. ఇవి భారతదేశం, సౌదీ అరేబియా దేశాల మధ్య జరిగిన మిలిటరీ విన్యాసాలు
    సి. ఇవి రాజస్థాన్‌లోని మహాజన్‌లో జరిగాయి
    డి. భారత్ నుంచి, సౌదీ అరేబియా నుంచి 45 మంది చొప్పున పాల్గొన్నారు
    1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
    3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి
18. **ఆస్ట్రేలియన్ ఓపెన్–2024 గురించి సరైన వాక్యం?**
    ఎ. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్ విజేతలు జాన్నిక్ సిన్నర్ & అర్యానా సబలెంకా
    బి. పురుషుల డబుల్స్‌ను రోహన్ బోపన్న, మాథ్యూ ఎబ్డెన్ గెలుపొందారు
    సి. రోహన్ బోపన్న పురుషుల డబుల్స్ టైటిల్ గెలవడం ఇది రెండోసారి
    డి. అతిపెద్ద వయసులో (43 సం.) పురుషుల డబుల్స్ టైటిల్, ప్రపంచ నెంబర్–1 ర్యాంకు సాధించడం ద్వారా రోహన్ బోపన్న రికార్డు సృష్టించాడు
    1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
    3) ఎ, సి, డి 4) ఎ, బి, సి
19. **2024, జనవరి 1న విజయవంతంగా ప్రయోగించిన PSLV–C58 రాకెట్ గురించి సరైన వాక్యం?**
    ఎ. ఇది ఎక్స్‌పీవో శాట్ ను మోసుకెళ్లింది
    బి. ఇది ఖగోళంలో బ్లాక్‌హోల్స్, పాలపుంతలు, ఎక్స్ కిరణాలపై అధ్యయనం చేస్తుంది
    సి. ఎక్స్‌పీవో శాట్‌లో 3 పరికరాలు ఉన్నాయి
    డి. ఎక్స్‌పీవో శాట్ బరువు 469 కిలోలు
    1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
    3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 1 | 4. 4 |
| 5. 2 | 6. 3 | 7. 2 | 8. 4 |
| 9. 3 | 10. 1 | 11. 2 | 12. 2 |
| 13. 4 | 14. 3 | 15. 4 | 16. 1 |
| 17. 3 | 18. 2 | 19. 4 | |

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187

